వీరభద్రస్వామి జాతర వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

'గృహజ్యోతి'ని వినియోగించుకోవాలి

ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

కురవి, మార్చి 3: అర్హులందరూ గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రూనాయక్ అన్నారు. ఆదివారం ఆయన ముందుగా వీరభద్రస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ముఖమండపంలో ఈవో సత్యనారాయణతో కలిసి కల్యాణ బ్రహ్మోత్సవాల కమిటీని నియమించారు. అక్కడే ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కల శిబిరాన్ని ప్రారంభించారు. విద్యుత్ అధికారులతో కలిసి గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించి, జీరో బిల్లును దడిగల స్వరూపకు అందజేసి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షక ఇంజినీర్ జనగామ నరేశ్, డివిజనల్ ఇంజినీర్ విజయ్, ఏడీఏ రమేశ్, ఏఏవో లావణ్య, ఏఈ శారద, జంపీరావు, వెంకటేశ్, సిద్ధు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ చైర్మన్‌గా కొర్ని రవీందర్‌రెడ్డి

కురవి వీరభద్రస్వామి ఆలయ, జాతర ప్రత్యేక కమిటీ చైర్మన్‌గా నేరడ గ్రామానికి చెందిన కొర్నిరవీందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. బాలగాని శ్రీనివాస్‌గౌడ్, కుదురుపాక ఉప్పలయ్య, బందెల సంజీవరెడ్డి, దొంగల జనార్దన్‌రెడ్డి, భూక్యా భక్ష, గద్దెల భిక్షపతి, చిన్నం గణేశ్, పొద్దుటూరు సత్యనారాయణ, భూక్యా శక్రు, గుగులోత్ సోమ్లా, వెంపటి శ్రీను, తెగుళ్ల వెంకటేష్ గౌడ్, కాసుల మల్లికార్జున్‌ను సభ్యులుగా నియమించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

గ్యారెంటీలను అమలు చేస్తాం

మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్

కేసముద్రం, మార్చి 3: ఎన్నికల్లో ఇచ్చిన మాటప్రకారం ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఆదివారం ఆయన పర్యటించారు. సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, నాయకులు గుగులోత్ దస్రూనాయక్, అంబటి మహేందర్‌రెడ్డి, బండారు వెంకన్న, బండారు దయాకర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్

దంతాలపల్లి, మార్చి 3 : మండలంలోని రామానుజపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ధర్మారపు ఉప్పలయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిశోర్ ఆదివారం ఉప్పలయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సూర్యాపేట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ దీపికాయుగేంధర్‌రావు, సూతనకల్, తుంగతుర్తి పీఏసీఎస్ చైర్మన్లు రజాక్, సైదులు, దంతాలపల్లి ఎంపీపీ ఉమామల్లారెడ్డి, తుంగతుర్తి ఎంపీపీ కవితారాములు, రైతుబంధు సమితి మాజీ కో ఆర్డినేటర్ మల్లారెడ్డి ఉన్నారు.

రెండు నెలలుగా నీళ్లు రావడం లేదు

మా గ్రామ పంచాయతీ పరిధిలోని తండాలకు రెండు నెలల నుంచి మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు. పలుమార్లు అధికారులకు చెప్పినా స్పందించడం లేదు. స్పెషల్ అధికారుల పాలనలో పట్టించుకునేవారే లేరు. మా గ్రామానికి స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న తహసీల్దార్ ఇప్పటివరకు మా తండాలకు రాలేదు. ఇప్పటికైనా అధికారులు మా తాగునీటి కష్టాలు తీర్చాలి.

–బానోత్ రామన్ననాయక్, మాజీ సర్పంచ్, లాలుతండా

చుక్క నీరులేక మోటర్లు తేలిన సంపు

లాలుతండాలో నీళ్ల గోస

- రెండు నెలలుగా అందని భగీరథ నీరు
- అధికారులకు విన్నవించినా పట్టింపులేదు..
- తాగునీటికి గిరిజన బిడ్డల అష్టకష్టాలు
- వ్యవసాయ బావులు, బోర్ల నీళ్లే ఆధారం

ఇనుగుర్తి, మార్చి 3: పూర్తిగా ఎండాకాలం రాకముందే తండాల్లోని గిరిజన బిడ్డలు తాగునీళ్లకు తండ్లాడుతున్నారు. ఇనుగుర్తి మండలంలోని లాలుతండాలో దాదాపు రెండు నెలల నుంచి మిషన్ భగీరథ నీళ్లు రాక అరిగోస పడుతున్నారు. మండలకేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామ పంచాయతీ పరిధిలో లాలుతండా, రాముతండా, వీరారెడ్డిపల్లి తండా, రూప్లాతండా, మాసుకుంట తండా, పన్యతండా ఉన్నాయి. వీటికి మిషన్ భగీరథ నీళ్లు సరఫరా చేసేందుకు 80 వేల లీటర్ల కెపాసిటీతో రూప్లాతండాలో సంపు నిర్మించారు. దాదాపు రెండు నెలల నుంచి ఈ సంపులోకి భగీరథ నీళ్లు సక్రమంగా రావడం లేదు. గత 15 రోజుల నుంచి చుక్క నీరు కూడా రాక సంపు ఖాళీ అయి, కరెంటు మోటర్లు తేలిపోయాయని తండావాసులు చెబుతున్నారు. గొంతు తడుపుకునేందు చుక్క నీళ్లు రాక ఎక్కడో దూరంలో వ్యవసాయ బావులు, బోర్లను ఆశ్రయించాల్సి వస్తుందని తండావాసులు ఆవేదన చెందుతున్నారు. తమ తాగునీటి కష్టాలు తీర్చాలని పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పెడచెవిన పెడుతున్నారని వాపోతున్నారు. కాగా, గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. ఈ క్రమంలో లాలుతండా గ్రామ పంచాయతీకి ఇనుగుర్తి మండల తహసీల్దార్ స్పెషల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్నారు. గత ఫిబ్రవరి 13న తహసీల్దార్‌గా బాధ్యతలు తీసుకున్న శైలజ ఇప్పటివరకు ఒక్కసారిగా కూడా లాలుతండాకు రాలేదని, మా తాగునీటి కష్టాలను వినలేదని గిరిజనులు ఆవేదనతో చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మా తండాల్లో తాగునీటి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

వ్యవసాయ బావినుంచి పైపుతో హౌస్‌లో నీళ్లు పట్టుకుంటున్న గిరిజన మహిళ

15 రోజులుగా నీళ్లు రావడం లేదు

లాలుతండా గ్రామ పంచాయతీ పరిధి రూప్లాతండాలోని మిషన్ భగీరథ సంపులోకి 15 రోజులుగా నీళ్లు రావడంలేదు. మరిపెడలో ఉన్న పంప్‌హౌస్ నుంచి నీళ్లు తక్కువగా రావడం వల్ల ఇనుగుర్తి మండలంలోని లాలుతండా జీపీకి నీళ్లు రావడం లేదు. మరో పది రోజులైతే భగీరథ నీళ్లు అసలే రావు. రిజర్వాయర్లలో నీళ్లు లేకపోవడమే ఇందుకు కారణం. ముందు ముందు ఎండలు ముదిరే అవకాశం ఉన్నందున భగీరథ నీళ్లు అందించడం కష్టం. పాతబావులు, బోర్లు రిపేర్లు చేయించడానికి మండలానికో స్పెషల్ అధికారిని ప్రభుత్వం నియమిస్తుంది.

–రాజేందర్, ఏఈ మిషన్ భగీరథ

మొదట్లనే గిట్లైతే ఎట్ల..

ఎండాకాలం మొదలైందో.. లేదో.. మాకు తాగడానికి గుక్కెడు నీళ్లు దొరకడం లేదు. వ్యవసాయ బావుల నుంచి పైపుల ద్వారా నీళ్లు పట్టుకుంటాన్నం. మా ఇంటి పక్కనే మిషన్ భగీరథ సంపు ఉంది. రెండు నెలల నుంచి సంపులోకి నీళ్లు రావడం లేదు. తాగడానికి నీళ్లు కరువైనయి. అధికారులు నీళ్లు వచ్చేటట్లు చేయాలె.

–నూనావత్ కములమ్మ, రూప్లాతండా

కాంగ్రెస్ తెచ్చిన తాగునీటి కష్టాలు

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మా తండావాసులకు తాగునీటి కష్టాలు మొదలైనయి. కేసీఆర్ ఉన్నప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండె. ఇట్లైతే ముమ్ముందు బతకడం కష్టమే. అధికారులు వెంటనే స్పందించి తాగునీటి సమస్యలను తీర్చాలి.

–గుగులోత్ నరేందర్, మాజీ ఉపసర్పంచ్

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కేసముద్రం, మార్చి 3 : కేసముద్రం విలేజ్ ప్రభుత్వ పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం పాఠశాలలో కలుసుకున్నారు. చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సరదాగా గడిపారు. చిన్ననాటి గురువులను సన్మానించారు. పాఠశాల హెచ్ఎం కొత్త జగన్మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, పుష్పలీల, సూర్యప్రకాశ్, బండి లక్ష్మణ్, బండారు మధును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలగలబోయిన అనిల్, కోడి సురేశ్, ఎండీ జానీ, మర్రిపల్లి లెనిన్, సతీశ్, మహేశ్ పాల్గొన్నారు.

సమ్మేళనంలో 2004-05 పూర్వ విద్యార్థులు

చికిత్స పొందుతూ ఒకరి మృతి

డోర్నకల్, మార్చి 3 : చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన ఆదివారం పెరుమాండ్ల సంకీస గ్రామంలో జరిగింది. సీఐ ఉపేందర్‌రావు కథనం ప్రకారం... పెరుమాండ్ల సంకీస గ్రామానికి చెందిన మామిండ్ల లక్ష్మీనారాయణ (38) గత నవంబర్ 23వ తేదీన తాటిచెట్టు పై నుంచి కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఖమ్మంలో ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. అతడి తండ్రి లాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. లక్ష్మీనారాయణకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

కుటుంబ కలహాలతో భీమా..

కురవి(సీరోలు): కుటుంబ కలహాలతో రైతు గుగులోత్ భీమా(63) మూడు రోజుల క్రితం ఆత్మహత్యాయత్నానికి పాల్పడి, చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు సీరోలు ఎస్సై విజయ్ రాంకుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. కురవి మండలం బలపాల శివారు లింగ్యాతండాకు చెందిన భీమా సీరోలు మండలం గోపాతండా పరిధిలో ఈనెల ఒకటిన పురుగులమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

7న అంగడి వేలం

నర్సింహులపేట, మార్చి 3: మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించే అంగడి కోసం ఈ నెల 7న వేలం నిర్వహించనున్నట్లు ఎంపీవో సోంలాల్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ..ఏప్రిల్ 1 నుంచి 31 మార్చి 2025 వరకు పశువులు, మేకలు, గొర్రెల రహదారి తైబజార్ (గంపచీటీ) ఉంటుందన్నారు. వేలంలో పాల్గొనే వారు రూ. 50 వేలు చెల్లించాలన్నారు. గతంలో గ్రామ పంచాయతీకి బాకీ ఉన్నవారు వేలంలో పాల్గొనే అవకాశం లేదన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కేసముద్రం, మార్చి 3 : మండల విద్యా వనరుల కేంద్రంలో పనిచేస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మెసెంజర్లు ఆదివారం ఎమ్మెల్యే మురళీనాయక్‌కు మండల కేంద్రంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర బాధ్యుడు భిక్షపతి మాట్లాడుతూ.. మెసెంజర్లను రెగ్యులరైజ్ చేయాలని కోరారు.

హరికృష్ణకు పరామర్శ

డోర్నకల్, మార్చి 3: మహబూబాబాద్ జిల్లా భారత యాదవ సమితి జిల్లా అధ్యక్షుడు ఎల్లావుల హరికృష్ణ యాదవ్‌కు ఇటీవల కాలు విరిగి చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దాసరి నగేశ్ ఆయనను పరామర్శించారు. ఆయన వెంట జిల్లా యూత్ కన్వీనర్ నాని యాదవ్, జిల్లా మహిళా నాయకురాలు ప్రవీణ యాదవ్, పండగ ఉపేందర్ యాదవ్, సురేశ్ ఉన్నారు.

జాబ్ రావడం ఆనందం

గూడూరు, మార్చి 3: గురుకుల ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపికైన మండలంలోని చంద్రుగూడేనికి చెందిన మిట్ట అనిల్ కుమార్‌రెడ్డితోపాటు అతడి తల్లిదండ్రులను 'ఒక్కరు మారిన చాలు' అనే స్వచ్ఛంద సంస్థ సన్మానించింది. సంస్థ ఫౌండర్ గోపీనాథ్ మాట్లాడుతూ.. అనిల్‌కుమార్‌రెడ్డి నిరుపేద కుటుంబంలో పుట్టి, కూలీ పనులు చేసుకుం టూ గురుకుల ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించారని అన్నారు.

అనిల్‌ను సన్మానిస్తున్న గోపీనాథ్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, SYED SAJID, S/o. SYED SADIQ (New Name), previously called SYED SAJED, S/o. SYED SADIQ (Old Name), R/o. 9-68, Vill. Tatikonda, Mdl. Ghanpur (Station), Dist. Jangaon(New), Warangal (Old), T.S., India. and solemnly declare

HMDA & RERA PLOTS

★3-5 సంవత్సరాలలో Future City భువనగిరిలో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456.

NT-320386

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

మృతుడి కుటుంబానికి పరామర్శ

గార్ల, మార్చి 3: మండలంలోని పోచారం గ్రామానికి బీఆర్ఎస్ నాయకుడు లింగాల సూరయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ ఆదివారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మార్కెట్ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపీటీసీ శీలం శెట్టి రమేశ్, గాజుల గణేశ్, లింగాల నాగేశ్వర్‌రావు, జన్నయ్య, లింగాల ఉమేశ్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియా నాయక్

అందరివాడు అంబేద్కర్

జయపురంలో విగ్రహావిష్కరణ

నర్సింహులపేట, మార్చి 3 : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని రిటైర్డ్ ఐఆర్‌టీఎస్ డాక్టర్ భరత్ భూషణ్ అన్నారు. ఆదివారం మండలంలోని జయపురం గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాల్యం నుంచి వివక్షతను ఎదుర్కొంటూ దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా విభిన్న పాత్రలు పోషించిన మహానాయకుడు అంబేద్కర్ అని కొనియాడరు. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగుశాఖ అధ్యక్షుడు చింతకింది కాశీం, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షుడు యాకూబ్, అర్జున్, సమర, మధుసూదన్, ప్రసాద్, అశోక్, మురళి, రామ్మూర్తి, ఎల్లయ్య, నరేశ్, యా కన్న పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న భరత్ భూషష్, సంఘాల నాయకులు

చుక్కల మందుకు చక్కని స్పందన

- జిల్లావ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం
- పల్స్ పోలియోను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు: చుక్కల మందు వేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, మార్చి 3 : ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేసి, నిండు ప్రాణాలను కాపాడాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. ఆదివారం ఆమె 2, 14వ వార్డుల్లో పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా 0-5సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు. సుంచు సంతోష్, పెదాగని సోమయ్య, జలకం శ్రీనివాస్, సోమ రాజశేఖర్, తూనం శ్రావణ్, కిషన్‌యాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు. వెలికట్ట గ్రామ పంచాయతీ పరిధిలోని టిక్యాతండా, పెద్దమంగ్యతండాల్లో, అదేవిధంగా గుర్తూరు గ్రామంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

ఇల్లెందులో ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం

గార్ల: మండల కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. నోడల్ అధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ దుర్గాప్రసాద్, ఎంపీడీవో మంగమ్మ, డాక్టర్లు రవీందర్, నవీన్, అనిత, గార్ల, బయ్యారం సీఐ రవి పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

కేసముద్రం: ఐదేళ్లలోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని ఎంపీపీ ఓలం చంద్రమోహన్ సూచించారు. ఆదివారం ఆయన మండలకేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మండలంలో 21 సెంటర్ల ద్వారా పోలియో చుక్కలు వేయిస్తున్నట్లు తెలిపారు. 1,877 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసి వందశాతం పూర్తి చేసినట్లు డాక్టర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్: పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న సూచించారు. ఆదివారం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా ఒకటవ వార్డు అంబేద్కర్ నగర్‌లో కౌన్సిలర్ కొండేటి హేమాచంద్రశేఖర్ చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సద్విజ, సీహెచ్‌వో వీరాబాబు, సూపర్‌వైజర్ వెంకన్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గంగారం: గంగారం మండలం వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రత్యూష మాట్లాడుతూ.. ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు నిర్మల, రమ, వసుంధర, సూపర్‌వైజర్ సరోజన పాల్గొన్నారు.

నెల్లికుదురులో 4621 మంది పిల్లలకు..

నెల్లికుదురు: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో 4,621 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు మండల వైద్యాధికారి వంశీకృష్ణ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 40 కేంద్రాలు ఏర్పాటు చేసి, 95శాతం మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు.

కురవిలో..

కురవి: కురవి, బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో పోలియో చుక్కల కార్యక్రమానికి చక్కని స్పందన లభించింది. కురవి పీహెచ్‌సీ పరిధిలో 4581 మంది పిల్లలకు 4,377 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ విరాజిత తెలిపారు. బలపాల పీహెచ్‌సీ పరిధిలో 1,576 మంది చిన్నారులు ఉండగా, 1447 మందికి పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ స్రవంతి తెలిపారు.

గూడూరులో 96 శాతం

గూడూరు: పోలియో రహిత దేశాన్ని నిర్మిద్దామని జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ఖాసీం, పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ యమున అన్నారు. ఆదివారం వారు గూడూరులోని పలు గ్రామాల్లో పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. అయోధ్యపురం పీహెచ్‌సీ పరిధిలో 95 శాతం, తీగలవేణి పీహెచ్‌సీ పరిధిలో 97 శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. రహదారి సరిగ్గా లేని మట్టెవాడ గ్రామ పరిధి దొరవారి తిమ్మాపురం గ్రామానికి వైద్యురాలు యమున తమ సిబ్బందితో కలిసి అటవీప్రాంతం నుంచి నడిచి వెళ్లి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాంబాబు, వైద్య సిబ్బంది సీతమ్మ, లోక్యానాయక్, గణేశ్, రమేశ్, షానుబేగం, అమల, హేమలత, అరుణ, సర్దార్‌బాబు, కృష్ణ పాల్గొన్నారు.

మరిపెడలో..

మరిపెడ: పోలియో రహిత సమాజ నిర్మాణమే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ లక్ష్యమని మరిపెడ పీహెచ్‌సీ వైద్యాధికారి రవి అన్నారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని పీహెచ్‌సీతోపాటు ఎల్లంపేట, వీరారం, బీచ్‌రాజుపల్లి, పురుషోత్తమాయగూడెం, ఎర్జర్ల, తానంచర్ల గ్రామాల్లో పోలియో చుక్కలు వేశారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట: నర్సింహులపేట మండలకేంద్రంతోపాటు అన్నిగ్రామాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు సీహెచ్‌వో బాలాజీ ఆదివారం తెలిపారు. మండలవ్యాప్తంగా మొత్తం 4306 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశామన్నారు.

దంతాలపల్లిలో 6,249 మందికి..

దంతాలపల్లి: మండల కేంద్రంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎంపీపీ వొలాద్రి ఉమామల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య మాట్లాడుతూ.. దంతాలపల్లి ప్రభుత్వ దవాఖాన పరిధిలోని నర్సింహులపేట, దంతాలపల్లి మండలాల్లో మొత్తం 6,652 మంది పిల్లలుండగా, ఆదివారం 6,249 మందికి పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. సీహెచ్‌వో బాలాజీ, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

పెద్దవంగరలో..

పెద్దవంగర : ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు. ఆదివారం మండలంలోని చిట్యాల గ్రామంలో ఆమె పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం మేరీ, శోభ, సునీత పాల్గొన్నారు.

చిన్నగూడూరులో..

చిన్నగూడూరు: మండలంలోని జయ్యారంలో ఎంపీపీ వల్లూరి పద్మావెంకట్‌రెడ్డి, గుండంరాజుపల్లిలో జడ్పీటీసీ మూల సునీతా మురళీధర్‌రెడ్డి, చిన్నగూడూరులో వైస్ ఎంపీపీ పీ వీరన్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్యాధికారి ప్రవీణ్, ఎస్సై ఝాన్సీ, ఎంపీడీవో రామారావు పాల్గొన్నారు.

గార్ల: పల్స్‌పోలియోను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య